

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 116 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 24, మార్చి 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# బెట్టింగ్ భూతం.. ప్రాణాలు తీస్తుంది




- ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ ను శాశ్వతంగా నిషేధించాలి
- క్రికెట్ బెట్టింగ్ కోట్ల రూపాయలను సునాయాసంగా కొల్లగొడుతుంది
- క్రికెట్ స్టేడియాల్లో బ్లాక్ టికెట్ల దందాకు కొదవలేదు
- ఐపీఎల్ క్రీడను హద్దులు దాటి వ్యసనాలకు వాడుతున్నారు
- ప్రాణరక్షణ కన్నా పైసా సంపాదనకే ప్రాధాన్యతనిస్తున్నారు
- ఆన్లైన్ గేమ్స్ వ్యామోహానికి అలవాటు పడకండి
- బెట్టింగ్ మోసాల వల్ల కండ్ల ముందే కోల్పోతున్న లెక్కలేనన్ని ప్రాణాలు
- క్రికెట్ మైదానాల్లో నిరంతరంగా కొనసాగుతున్న బ్లాక్ టికెట్ల దందా!
- బ్లాక్ టికెట్ల దందాను అరికట్టాల్సిన అధికారులే అండగా నిలుస్తున్నారు ?
- అదుపుతప్పుతున్న అక్రమ వ్యాపారాన్ని అరికట్టే నాధులేలేరా ! : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్(జై భీమ్ డెస్క్)**

ప్రపంచవ్యాప్తంగా ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియం లీగ్) క్రికెట్ క్రీడాకు ఎక్కడ లేనంత క్రేజ్ ఉందని డాక్టర్ బరిగెల శివ అన్నారు. ఐపీఎల్ ప్రారంభమవుతుంది అనగానే బెట్టింగ్ రాయుళ్లు ఖండాలు... ఉపఖండాలు.... దాటి ఆన్లైన్ బెట్టింగ్ ను ప్రారంభిస్తున్నారన్నారు. ఒకవైపు క్రికెట్ పై మక్కువతో క్రికెట్ బెట్టింగ్ దారులు వేల కోట్ల రూపాయలను, లక్షల కోట్ల రూపాయలను బెట్టింగ్ రూపంలో కొల్ల గొడుతుండగా. సంపన్నులంతా బెట్టింగ్ వ్యసనానికి బానిసలై ఆన్లైన్ బెట్టింగ్ ను ఆనవాయితీగా కొనసాగిస్తున్నారన్నారు. భారతదేశవ్యాప్తంగా ఆన్లైన్ బెట్టింగ్ పై కఠినమైన చర్యలు తీసుకోబడాలన్నారు. ఎక్కడ చూసిన నామమాత్రపు చర్యలు తీసుకోవడం వల్ల ప్రయోజనం ఏమీ లేదన్నారు. ప్రభుత్వ అధికారులే ఎక్కువగా ఆన్లైన్ బెట్టింగ్ గేమ్లలో పాల్గొంటున్నారని తీవ్రంగా ఖండించారు. ఎన్ని కేసులు కడుతున్నప్పటికిని ఆన్లైన్ బెట్టింగ్ దందా మాత్రం కనీసం కూడా నిలుపుదల కాలేకపోతుందన్నారు. బెట్టింగ్ బీజాలను ఆదిలోనే తుంచేయాలని ప్రభుత్వాలకు సూచించారు. మనుషుల ప్రాణాలను పిట్టల్లా తోడేస్తున్న బెట్టింగ్ దందాపై దేశవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ చాక చక్యంగా వ్యవహరించాలన్నారు. క్రికెట్ స్టేడియాల చుట్టూ బ్లాక్ టికెట్ల దందా కొనసాగిస్తున్న అసాంఘిక శక్తులే ఎక్కువ శాతం క్రికెట్ బెట్టింగ్ ఆన్లైన్ దందాను నడిపిస్తున్నట్లు దేశవ్యాప్తంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వాలు చూసి చూడనట్లు పట్టించుకోకపోవడం వల్ల ఆన్లైన్ బెట్టింగ్ దందా ఏకంగా బజారునకు ఎక్కిందన్నారు. యువత ప్రాణాలకు రక్షణ లేకుండా కొనసాగించబడుతున్న క్రికెట్ బ్లాక్ టికెట్ల దందాకు అయా స్టేడియాల యాజమాన్యమే బాధ్యత వహించాలన్నారు. నియమాలకు విరుద్ధంగా బ్లాక్ టికెట్లను వ్యాపారంగా నడిపిస్తున్న వ్యక్తుల పట్ల స్టేడియంలో సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. క్రీడా మైదానంలో మ్యాచులు కొనసాగుతున్నంతసేపు దేశవ్యాప్తంగా ఆన్లైన్ బెట్టింగ్ వ్యాపారం జోరుగా సాగుతుందన్నారు. పోలీస్ ఉన్నత అధికారులైన పోలీస్ కమిషనర్లు బెట్టింగ్ భూతంపై కఠినంగా వ్యవహరించాలని కింది సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికిని యదేచ్చగా కొనసాగుతున్న బెట్టింగ్ వ్యాపారం మాత్రం నామమాత్రానికి కూడా


- మిగతా 2లో..



**డాక్టర్ బరిగెల శివ**
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# గ్రామాల్లో ఇక రెవెన్యూ సేవలు !

- 10,953 గ్రామ పాలనాధికారి పోస్టులు..
- జీపీఓలకు ఇప్పటికే 6 వేల మంది పాత వీఆర్వో, వీఆర్ఏల ఆప్షన్స్
- మిగిలిన పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్లో నింపే చాన్స్
- గ్రామాల్లో ఇక రెవెన్యూ సేవలు..



వివరాలు 2లో

# ఆ మూడు రోజులు సెలవులు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం షబ్-ఎ-ఖదర్, జుమాతుల్-విదా, ఈద్-ఉల్-ఫితర్ లకు సెలవులు ప్రకటించింది. ఈద్ రోజున ఇప్పటికే సెలవులు ప్రకటించినప్పటికీ, నెలవంక దర్శనాన్ని బట్టి తేదీలు మారవచ్చు. రాష్ట్ర ప్రభుత్వ అధికారిక క్యాలెండర్ ప్రకారం, షబ్-ఎ-ఖదర్, జుమాతుల్-విదా సెలవులు మార్చి 28 శుక్రవారం, మార్చి 31, ఏప్రిల్ 1 తేదీలను ఈద్-ఉల్-ఫితర్ సెలవులుగా ప్రకటించారు. ఈ తేదీలు నెలవంక దర్శనాన్ని బట్టి ఉంటాయి. షబ్-ఎ-ఖదర్ సెలవులను ఐచ్ఛికంగా ప్రకటించినప్పటికీ, ఈద్ సెలవులను సాధారణ సెలవుగా ప్రకటించారు. ఈద్-ఉల్-ఫితర్ వేడుక నెలవంక దర్శనం మీద ఆధారపడి ఉంటుంది. మార్చి 30న నెలవంక కనిపిస్తే, మార్చి 31న ఈద్ జరుపుకుంటారు. లేకుంటే, ఏప్రిల్ 1న జరుపుకుంటారు. అదేవిధంగా, ఈద్-ఉల్-ఫితర్ సెలవులు కూడా మారుతాయి. తెలంగాణలో షబ్-ఎ-ఖదర్ సెలవుల్లో ఎటువంటి మార్పు ఉండదు. హైదరాబాద్లోని వివిధ దుకాణాలలో అమ్మకాల జోరు కొనసాగుతూ ఉంది.

# జర్నలిస్టులకు మంత్రి పొంగులేటి హామీ..

- పది ఎకరాలకు సంబంధించి న్యాయం చేస్తా...
- ప్రెస్ క్లబ్ కు స్థలం మంజూరు చేయాలని కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చిన పొంగులేటి
- మంత్రిని కలిసిన టియుడబ్ల్యూజే ఐజేయూ నేతలు



**భద్రాద్రి కొత్తగూడెం :**


జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు పై టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం నాడు కొత్తగూడెం పర్యటనలో భాగంగా కొత్తగూడెం క్లబ్ కు వచ్చిన మంత్రి పొంగులేటిని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నాయకులు జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏర్పుల సుధాకర్, జాయింట్ సెక్రటరీ ఎర్ర ఈశ్వర్, సీనియర్ జర్నలిస్టు (వెలుగు )పోతు రాజేందర్, సుజాతనగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహేష్ కలిశారు. జర్నలిస్టులకు కేటాయించిన పది ఎకరాల భూమికి సంబంధించి ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జర్నలిస్టుల స్థలాలకు సంబంధించి గజానికి 250 రూపాయల చొప్పున ధర నిర్ణయించి అందించాలని ముఖ్యమంత్రికి సిఫారసు విషయాన్ని ఐజేయు నాయకులు గుర్తు చేయడం జరిగింది. అట్టి విషయంపై ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు.. అదేవిధంగా కొత్తగూడెం ప్రెస్ క్లబ్ కు సంబంధించి వెంటనే స్థలాన్ని మంజూరు చేస్తానని హామీ ఇస్తూనే పక్కనే ఉన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారికి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు పాల్గొన్నారు.

# చిరకాల స్నేహితుల స్నేహబంధం

- ఎస్సీ వర్గీకరణలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకారం మరువలేనిది
- ప్రధానమంత్రిని మెప్పించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- అణగారిన వర్గాలపై కన్నతండ్రి ప్రేమను కనపరిచిన కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి
- ఎస్సీ వర్గీయులు శాశ్వతంగా కేంద్రమంత్రికి రుణపడి ఉంటామని హామీ ఇచ్చిన ఎంకేఎం

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ పోరాట ఉద్యమానికి అండగా నిలవడమే కాకుండా శాశ్వత పరిష్కారం సఫలీకృతం కావడంలో క్రియాశీలక పాత్ర పోషించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎంఆర్పిఎస్ ఉద్యమ పోరాట వీరుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అత్యంత సన్నిహితులుగా తెలంగాణ సమాజం భావిస్తుంది. ప్రభుత్వాలు ఉన్నా ...లేకున్నా.... మందకృష్ణను సొంత కుటుంబ సభ్యునిగా చూసుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దళిత జాతి పట్ల తన అపార ప్రేమానురాగాలను వ్యక్తపరిచారు. సాధించుకున్న ఉద్యమ ఫలితంలో కన్నీటి విజయాన్ని తనివి తీర ఆస్వాదిస్తున్న దళిత సామాజిక వర్గం కిషన్ రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటుంది.



ఆదివారం హైదరాబాదులోని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి నివాసంలో పూర్వకంగా కలిసిన మంద కృష్ణ మాదిగ ...ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం విజయ శిఖరాలను తాకిన సందర్భాన్ని పురస్కరించుకుని, ఉద్యమానికి మొదటి నుండి మద్దతుగా ఉండి ఈ విజయం దరి చేరడానికి కీలక పాత్ర పోషించిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రివర్యులు, మాదిగల ఆత్మబంధువు జి.కిషన్ రెడ్డిని ఎమ్మార్పీఎస్అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గౌరవ పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డికి మంద కృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మంద కృష్ణ మాదిగకి కిషన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తాజా పరిస్థితుల గురించి ఇరువురు చర్చించుకున్నారు.

# గ్రామాల్లో.. ఇక రెవెన్యూ సేవలు !

**10,953 గ్రామ పాలనాధికారి పోస్టులు..**
**జీపీఓలకు ఇప్పటికే 6 వేల మంది పాత వీఆర్వో, వీఆర్ఏల ఆప్షన్స్**
**మిగిలిన పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్లో నింపే చాన్స్**
**గ్రామాల్లో ఇక రెవెన్యూ సేవలు..**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. వీరిని గ్రామ పాలన ఆఫీసర్ (జీపీవో)గా పిలవనున్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేసిన వారి నుంచి ఆప్షన్ తీసుకొని వారిని 'గ్రామ పాలన అధికారి'గా నియమించనున్నారు. ఇందుకు సంబంధించిన తదుపరి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖను ఆర్థిక శాఖ కోరింది. ఇప్పటికే ఇతర శాఖల్లో వీలినమైన వీఆర్వోలు, వీఆర్ఏల నుంచి రెవెన్యూ శాఖ ఆప్షన్స్ తీసుకున్నది. ఇందులో 7 వేల లోపే జీపీవోలుగా చేసేందుకు ముందుకు వచ్చారు. వీరందరికీ ఒక పరీక్ష నిర్వహించి, వారి నైపుణ్యాలను అంచనా వేశాకే.. జీపీవోలుగా నియమించనున్నారు. వీళ్ల ద్వారా దాదాపు 6 వేల వరకు పోస్టులు భర్తీ అవుతాయని తెలిసింది. ఇక మిగిలిన పోస్టులను డిగ్రీ అర్హతతో డైరెక్ట్ రిక్రూట్మెంట్ద్వారా తీసుకోనున్నట్టు సెక్రటేరియేట్వర్గాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా మార్చి 6న సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో.. రాష్ట్రంలో 10,954 రెవెన్యూ గ్రామాలకు గ్రామ పాలన అధికారులను నియమించాలని నిర్ణయం తీసుకున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేయడంతోపాటు వీఆర్వో, వీఆర్ఏలను ఇతర ప్రభుత్వ శాఖల్లో విలీనం చేసింది. ఫలితంగా క్షేత్రస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ కుంటుపడింది. దీంతో మళ్లీ గ్రామ పాలన అధికారులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

**ఎక్కువ మంది ఆసక్తి చూపట్లే..**

గత సర్కారు హయంలో వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థపై ఎక్కువగా అవినీతి ఆరోపణలు వచ్చాయి. పై అధికారులు వసూళ్ల కోసం తమను వాడుకున్నారని, చివరికి తాము బద్నాం అయ్యామనే భావన చాలా మంది వీఆర్వోలు, వీఆర్ఏల్లో ఉన్నది. మరోసారి గ్రామస్థాయి అధికారులుగా వెళ్తే అదే సమస్య వస్తుందని చాలా మంది భావిస్తున్నారు. అలాగే, జీపీవోలుగా పనిచేస్తే పెద్దగా ప్రమోషన్లు రావని ఆలోచిస్తున్నారు. అదే సమయంలో ఎగ్జామ్ పెట్టి తీసుకోవాలని నిర్ణయించడంతో చాలామంది వెనుకడుగు వేస్తున్నట్టు తెలిసింది. నాటి ప్రభుత్వం 2020 అక్టోబర్ లో దాదాపు 22 వేలకు పైగా వీఆర్వో, వీఆర్ఏలను 37 శాఖల్లోని వివిధ పోస్టుల్లో సర్దుబాటు చేసింది. దీంతో ఇప్పటికే వీరంతా ఆయా శాఖల్లో సెట్అయ్యారు. జాబ్చార్ట్ కూడా పరిమితంగా ఉండడంతో ఉన్న శాఖల్లోనే కంటిన్యూ కావాలని ఎక్కువ మంది వీఆర్వోలు భావిస్తున్నారు. కొన్ని శాఖల్లో సీనియర్ అసిస్టెంట్లుగా, సూపరింటెండెంట్లుగా కూడా కొందరు వెళ్లారు. దీంతో ఆయా పోస్టుల్లో సీనియారిటీ, ప్రమోషన్లను దృష్టిలో ఉంచుకొని, తిరిగి గ్రామ పాలనాధికారిగా వచ్చేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపించడం లేదని తెలుస్తున్నది.

**జాబ్ చార్ట్ రెడీ..**

అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలకు క్షేత్రస్థాయిలో అవసరమైన ఎంక్వైరీని గ్రామ పాలన ఆఫీసర్లతోనే చేయించేలా జాబ్ చార్ట్ను ప్రభుత్వం తయారు చేస్తున్నది. కొత్తగా వచ్చిన భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ రికార్డులను మాన్యువల్గా వీరితోనే నిర్వహించనున్నది. 12 కాలమ్ ల నుంచి 14 కాలమ్లు మాన్యువల్ రికార్డ్సులో పెట్టనున్నట్టు తెలిసింది. దీంతోపాటు గ్రామానికొక అధికారి ఉంటే క్యాస్ట్, ఇన్కం వంటి సర్టిఫికెట్లతోపాటు పంచనామా, భూముల రికార్డులు, ప్రభుత్వ భూములు, చెరువులు, నీటి వనరుల పరిరక్షణ సహా భూ సంబంధిత వ్యవహారాల్లో క్షేత్రస్థాయి విచారణ కొత్తగా నియమించనున్న అధికారులకు అప్పగించనున్నది. ల్యాండ్ సర్వే రిలేటెడ్ వర్క్సు అసిస్టెన్స్ చేయడం, వివిధ ప్రభుత్వ పథకాలకు అర్హుల గుర్తింపు, భూ సర్వేకు సహాయకారిగా ఉండడం, విపత్తులు, ఇతర అత్యవసర సేవల్లో తోడ్పాటు అందించడం వంటి బాధ్యతలతోపాటు సాధారణ పరిపాలన శాఖ ఏమైనా డ్యూటీలు అసిస్టెన్స్ చేసేలా డ్యూటీ చార్ట్ రూపొందిస్తున్నారు.

## సరైన గుర్తింపు కార్డు చూపించి కండక్టర్కి సహకరించండి

**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగముగా తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రయాణికు లకు మహబూబాబాద్ సర్వీసుల నందు ఉచిత ప్రయాణము నిరాటంకంగా ఉత్తమముగా చేయుట జరుగుతుంది. కానీ కొన్ని సందర్భములలో ఆధార్ కార్డు నందు గుర్తుపట్టలేని విధముగా ఫోటోలు వుండుట వలన, కండక్టర్ లు సర్వీసు చేయునపుడు, ఆధార్ తో సరిపోల్చుకొనుటకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి మరియు బస్సు చెక్ అయినపుడు వారికి ఇబ్బంది కలుగుతునవి. కావున, మహిళా ప్రయాణికులు, బస్సులో ప్రయాణము చేయునపుడు, తమ యొక్క ఒరిజినల్ అప్డేటెడ్ ఆధార్ కార్డును లేదా ఏదైనా అప్డిటెడ్ ప్రభుత్వ గుర్తింపు కార్డును తప్పకుండా కండక్టర్కు చూపించి జీరో టికెట్ తీసుకొని కండక్టర్లు సహకరించగలరని డిపో మేనేజర్ మహబూబాబాద్ ఒక ప్రకటనలో తెలిపారు.




# బెట్టింగ్ భూతం ప్రాణాలు తీస్తుంది

మొదటి పేజీ తరువాయి

నిలుపుదల కాలేకపోతుందన్నారు. పేకాటకన్నా ఫ్యాషన్ గా మారిపోయిన క్రికెట్ బెట్టింగ్ వ్యవహారాన్ని కొనసాగిస్తున్న వ్యక్తులను కఠినాతి కఠినంగా శిక్షించాల్సిందేనన్నారు. ప్రభుత్వాల కండ్లుగప్పి పోలీస్ అధికారుల కన్నులుగప్పి ఆన్లైన్ బెట్టింగ్ వ్యవహారాన్ని కొనసాగిస్తామంటే సహించేది లేదన్నారు. మీడియా, సోషల్ మీడియా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ను నిర్మూలించడానికి నిర్మోహమాటం లేకుండా ముందుకు రావాలన్నారు. సాంకేతిక నైపుణ్యతలతో బెట్టింగ్ గేమ్స్ పై దాడులు నిర్వహించాలన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ ద్వారా కోల్పోబడుతున్న ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. సమాజంలో ఆన్లైన్ బెట్టింగ్ నిర్మూలించబడడానికి యువతకు ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలన్నారు. ప్రధాన ప్రాంతాలలో ఆన్లైన్ బెట్టింగ్ ద్వారా జరుగుతున్న మోసాల పట్ల అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. క్రికెట్ క్రీడను ఆస్వాదించడం ఎంతటి మానసిక ఆనందాన్ని కలిగిస్తుందో క్రికెట్ బెట్టింగ్ ను కొనసాగిస్తూ బ్లాక్ టికెట్ల దందాలో పాల్గొనడం వల్ల అంతకుమించి తీవ్రమైన ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. దేశవ్యాప్తంగా దర్జాగా కొనసాగుతున్న క్రికెట్ బెట్టింగ్ ను నామరూపం లేకుండా తరిమికొట్టాలన్నారు. సంపన్నులు కూడా తమాషాల కోసం క్రికెట్ బెట్టింగ్ లాడితే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిపోతుందన్నారు. కొత్త తరహా ఆన్లైన్ బెట్టింగ్ వ్యవహారాన్ని పెంచి పోషిస్తున్నది సంపన్ను లేనంటూ వాళ్ల రహస్య సమాచారాలను గుడార్ధకంగా పసిదట్టాలన్నారు. నిరంతరంగా కొనసాగిస్తున్న క్రికెట్ బెట్టింగ్లను చాకచక్యంగా పసిగట్టి దాడులు నిర్వహించి క్రికెట్ బెట్టింగ్ ను శాశ్వతంగా నిర్మూలించాలన్నారు. స్టేడియాల కమిటీ సభ్యులే కండ్లుగప్పి బ్లాక్ టికెట్ల దందాను కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వాలు పసిగట్టలేని విధంగా అటు బ్లాక్ టికెట్ల దందా ఇటు ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ దందా! తయారైందన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలోని ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే క్రికెట్ ఆన్లైన్ బెట్టింగ్ దందాను సమూలంగా నిర్మూలించవచ్చునని పేర్కొన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ కు పాల్పడుతూ అంచనాలకు మించి అప్పులపాలవుతున్న వాళ్లలో చాలామంది సునాయాసంగా ప్రాణాలు తీసుకుంటూ బలవన్మరణాలకు పాల్పడుతున్నారన్నారు. ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ భూతాన్ని తరిమికొడదాం సమాజాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ప్రాణాంతకమైన బెట్టింగ్ భూతం నుండి యువతను, సామాన్యులను కాపాడుదామన్నారు.

## మహనీయుని ఉద్యమానికి మరువలేని గౌరవం

**మాదిగల మహాత్మునికి ఆత్మీయ సన్మానం**
**పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పోరాటాలకు దాసోహమైన ప్రభుత్వాలు**



**ఆంధ్రప్రదేశ్ జై భీమ్ న్యూస్:-**

ఎస్సీ వర్గీకరణ విజయసారథి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగని తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి సశన సభ్యులు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా మంద కృష్ణని కలసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మంద కృష్ణ మాదిగ కొలికపూడి ఎమ్మెల్యే శ్రీనివాస్కు శుభాకాంక్షలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల ఎస్సీ వర్గీకరణ పై క్యాబినెట్ తీర్మానం, శాసనసభ ఏకగ్రీవ తీర్మాణం చేయడం పై రాష్ట్ర ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమ స్వప్నం సాకారమైన నేపథ్యంలో ఈ విజయాన్ని సాధించినందుకు గాను ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాస్ మందకృష్ణ మాదిగకు శాలువాతో సన్మానం చేసి కుటుంబ సభ్యుల సమక్షంలో మంద కృష్ణ ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ పోరాటం విజయతీరాలకు చేరుకొని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కు క్యాబినెట్ లో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన మంత్రులకు, ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి శాసన సభ్యులందరికీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగకు తన ఇంటిలో ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ లకు ఘన నివాళి

**కేయూ క్యాంపస్: (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ ఎబివిపి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశంచి డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడి ఉరికొయ్యను ముద్దాడిన యువ కిశోరాలైన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లను దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. 1930వ ప్రాంతంలో దేశ ప్రజల్లో స్వాతంత్రోద్యమ కాంక్షను రగిలించి మన స్వాతంత్ర్యం మన చేతుల్లోనే ఉందని ప్రజల్లో చైతన్యాన్ని నింపి దేశం కోసం,ధర్మం కోసం భరతమాత సంకేళ్ళను త్రెంచడం కోసం ప్రాణాలర్పించిన ఆ ముగ్గురు వీరుల పోరాట స్ఫూర్తిని దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు ప్రశాంత్, ఎబివిపి కేయూ ప్రధాన కార్యదర్శి శివ, సంయుక్త, సాయి ప్రియ, విష్ణు వర్ధన్, పున్నంచందర్ తదితరులు పాల్గొన్నారు.



# చలో హైదరాబాద్


**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**



ఈ కార్యక్రమా న్ని విజయవంతం చెయ్యగలరు ఈ నెల25 న పంచాయతీ కార్మికులకు 6,నెలల నుండి పెరకుపోయినా పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి అని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సంఘము (సీఐటీయూ) ఓదెల మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి నాగయ్య అన్నారు మండల అధ్యక్షుడు ఆకుల నరేష్ మాట్లాడుతూ గ్రామాలు పరి శుభ్రంగా,సస్య శ్యామలంగా ఉన్నాయంటే గ్రామ పంచాయతీ కార్మికులు నిరంతరం శ్రమిస్తుంటే సాక్షాత్తు ముఖ్యమంత్రి జనవరి నెల నుండి పంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు చెల్లిస్తామని చెప్పిన అమలు కాలేని పరిస్థితి దాపరిచిందని అన్నారు. పంచాయతీ కార్మికుల జీవితాలు చాలా దుర్భరంగా మారిందని అయన తెలిపారు.

## క్రికెట్ విజేత పొలిటికల్ సైన్స్ విభాగం

**రన్నర్స్ గా ఇన్ఫర్మేటిక్స్ (కంప్యూటర్ సైన్స్)**
**మ్యాచ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పాలకమండలి సభ్యులు స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్**
**హెూరాహెూరీగా సాగిన మ్యాచ్లో విజేతగా నిలిచిన పొలిటికల్ సైన్స్**
**కేయులో క్రీడలు నిర్వహించాలని పట్టుబట్టిన ఆచార్య సురేష్ లాల్**
**క్రీడా స్ఫూర్తిని పెంపొందిద్దాం**





**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

శనివారం జరిగిన క్రికెట్ మ్యాచ్ పొలిటికల్ సైన్స్ కంప్యూటర్ సైన్స్ క్రికెట్ ఫైనల్స్కి అతిథులు పాలకమండలి సభ్యులు, టు విద్య కేంద్ర సంచాలకులు ఆచార్య సురేష్ లాల్, కేయూ పాలకమండలి సభ్యురాలు బి. రమా కంప్యూటర్ సైన్స్ హెడ్ ,స్పోర్ట్సుబోర్డు డైరెక్టర్ ఆచార్య వెంకయ్య పాల్గొని మ్యాచ్ ప్రారంభించారు. కంప్యూటర్ సైన్స్ టాస్ గెలిచి మొదటగా బౌలింగ్ యెంచుకొని పొలిటికల్ సైన్స్ టీమ్ ని 87 పరుగులిచ్చి 7వికెట్స్ పడగొట్టారు. శివ అనే అతను వరుసగా ముడువికెట్స్ పడగొట్టాడు. తర్వాత ఫీల్డింగ్ చేసిన పొలిటికల్ సైన్స్ టీమ్ 12 ఓవర్స్ లో 76 పరుగులకు అల్ అవుట్ చేసి కంప్యూటర్ సైన్స్ పై విజయము సాధించారు.



# భక్తకోటి జనానికి భగవంతుని దీవెనలు

**పసుపు (బండారి)మయమైన మల్లన్న ఆలయ ప్రాంగణం**
**ఘనంగా మల్లన్న పెద్దపట్నం**

**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

ఐలోని మల్లన్న శరణు శరణు అంటూ వేలాది మంది భక్తులు పారవశ్యంలో..ఆదివారం పర్వదినాన పెద్దపట్నం కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. మంత్రముగ్ధులై భక్తులు పెద్ద పట్నన్ని వీక్షించారు. భక్తుల కొంగు బంగారం కోరమీసాల ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం జాతరలో చివరి వారంలో బలిజ మేడలమ్మ,గొల్లకేతమ్మ సామెత మల్లికార్జున స్వామి కళ్యాణం సందర్భంగా ఆలయ ఆవరణలో ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో సుమారు 60 మంది 50 విస్తీర్ణంతో 6గం.లు శ్రమించి పెద్దపట్నం వేశారు. క్వింటాళ్ల కొద్ది పసుపు, కుంకుమ బియ్యంపిండి,పచ్చ ముగ్గులను పెద్దపట్నం వేయడానికి వినియోగించారు.అనంతరం ఆలయ గర్భగుడి నుంచి ఉత్సవ విగ్రహాలతో అర్చకులు ఊరేగింపుగా వచ్చి పెద్దపట్నం వద్ద పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు పెద్దపట్నం దాటిన వెంటనే వేలాదిగా తరలివచ్చిన భక్తులు,ఒగ్గుపూజరులు,శివసత్తులు



పెద్దపట్నం తొక్కేందుకు పోటీపడ్డారు.సుమారు 50 వేల మంది భక్తులు పెద్ద పట్నం వేడుకలను తిలకించినట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు,టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు దంపతులు,ఉప ప్రధానార్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు, పాతర్లపాటి శ్రీనివాస్ అయినవోలు మధుకర్ శర్మ, వేద పండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి,అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ,నందనం మధు శర్మ,పాతర్లపాటి నరేష్ శర్మ, నందనం మధు శర్మ, ఉప్పుల శ్రీనివాస్, దేవేందర్ ఒగ్గు పూజారులు మజ్జిగ మహేందర్ మజ్జిగ రాజయ్య, మజ్జిగ అశోక్ తదితర ఒగ్గువారు,మాజీ చైర్మన్ మునిగాల సంపత్ కుమార్ దంపతులు, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో తాగు నీటి సమస్య రావద్దు

**దామర గ్రామానికి ధర్మసాగర్ నుండి నీళ్ళు అందించడానికి పైప్ లైన్ కోసం తక్షణమే 20 లక్షల రూపాయలు మంజూరు**
**నియోజకవర్గంలో పారదర్శంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక జరగాలి**
**రేషన్ షాపుల్లో ఉగాది నుండి సన్న బియ్యం పంపిణీ జరగాలి**
**కొత్త రేషన్ కార్డుల అర్హుల ఎంపిక ప్రాసెస్ పూర్తి చేయాలి**
**రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుల వృత్తులు ఉపాధి కల్పన పై గ్రామాల్లో అవగాహన కల్పించాలి**
**మండల, జిల్లా అధికారులు సమన్వయం చేసుకొని సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి**
**హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని మూడు జిల్లాల్లో ఉన్న ఏడు మండలాల్లో వేసవి కాలం దృష్ట్యా తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిద్దిపేట, కరీంనగర్ , హనుమకొండ జిల్లాల అడిషనల్ కలెక్టర్ లు ,జిల్లా, మండల స్థాయి అధికారులు ,పంచాయతీ సెక్రటరీలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో తాగు నీటితో పాటు ఇతర ఏ సమస్యలు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సమస్య నా దృష్టికి తీసుకురాకుండా అధికారులు సమస్య పరిష్కారం చేయకుండా ప్రజలు ఇబ్బందులు పడితే అధికారులదే బాధ్యత అని హెచ్చరించారు. గ్రామాల్లో తాత్కాలిక బావులు ,బోర్లను తీసుకొని పైప్ లైన్ మోటార్లు బిగించి నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోనీ ఏ ఏ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయని మంచి నీటి సమస్యలు కాకుండా రోడ్లు ఇతర ఏ సమస్యలు ఉన్నా ఆరా తీశారు. గ్రామాల్లో ఉన్న సమస్యల పై ఇప్పటికే ఉన్న ప్రొసీడింగ్స్ ను మూడు రోజుల్లో క్లియర్ చేస్తామని తరువాత సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఎల్కతుర్తి మండలం ధామర గ్రామంలో మంచి నీటి కి ఇబ్బందులు ఉండడం ధర్మసాగర్ నుండి దామర పైప్ లైన్ వేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే 20 లక్షలు మంజూరు చేశారు. ఆర్ డబ్ల్యూఎస్ సమస్యల పై టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్య పై పిర్యాదు చేయాలన్నారు. నవాబ్ పేట లో వాగులో ఉన్న బావి నుండి పైప్ లైన్ కోసం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీ, మండల అధికారులు ,జిల్లా అధికారులు, ఏఈ, డిఈ, ఈఈ, ఎస్సి లందరూ సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు అయ్యాయని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఆదేశించారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు రావాలన్నారు. ఇళ్లు లేని పేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఇందులో రాజకీయ ప్రభావం ఉండదన్నారు. త్వరలోనే లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా వారికి సహకరించాలని సూచించారు. ఉగాది నుండి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లబ్దిదారులకు కచ్చితంగా సన్న బియ్యం పంపిణీ చేయాలని, దొడ్డు బియ్యం కలపడం, ఇప్పటికే ఉన్న దొడ్డు బియ్యం ఇవ్వడం లాంటివి చేయవద్దని సూచించారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియకు ఎంపిక ప్రాసెస్ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఉన్న మూడు జిల్లాల పరిధిలో రేషన్ కార్డుల లబ్దిదారుల ఎంపికకు మీ సేవ, ప్రజా పాలన ద్వారా గ్రామ సభల్లో వచ్చిన అప్లికేషన్ లలో అర్హుల ఎంపిక పూర్తి చేయగానే రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు రైతులకు ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు సమన్వయం చేసుకొని కొనుగోలు ప్రక్రియ జరగాలి. అధిక తూకం చేస్తే చర్యలు ఉంటాయి. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద వాటర్ , లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న రాజీవ్ యువ వికాసం గ్రామ స్థాయి వరకు వెళ్ళలిం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు అర్హులైన వారికి కుల వృత్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి 50 వేల నుండి 4 లక్షల వరకు ఆర్థిక సహాయం చేయడానికి ఇప్పటికే అప్లికేషన్లు ప్రారంభం అయ్యాయి. దీనిని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపయోగించుకునేల అవగాహన కల్పించాలనీ సూచించారు. నియోజకవర్గంలో ఉన్న ఈజిఎస్ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఒక హుస్నాబాద్ నియోజకవర్గంలోని 250 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ, మూడు జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, మండల అధికారులు, హుస్నాబాద్ అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.





# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం చేద్దాం

**పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు**
**కెయులో కామ్రేడ్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

భారత జాతీయోద్యమ విప్లవ వీరులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత కుల,మత, దోపిడీ, ఆర్థిక సమానతలకు వ్యతిరేకంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఉద్యమాలు ఉధృతం చేద్దామని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు పిలుపునిచ్చారు. ఆదివారం కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి గేటు ముందు, కెయు గర్ల్స్ హాస్టల్స్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లను స్మరిస్తూ వారి చిత్రపటాలకు పువ్వులతో ఘనంగా నివాళి అర్పించి, 94వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ అతి చిన్న వయసులో, నునూగు మీసాల నవయవ్వనంలో భారతదేశ స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను లెక్క చేయకుండా ఉరికంబానికి అర్పించి షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ లు భారత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. మోడీ ప్రభుత్వం భారత జాతీయోద్యమంలో ప్రాణాలర్పించిన జాతీయోద్యమ విప్లవ వీరుల జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో నుంచి తొలగిస్తూ భవిష్యత్ తరాలకు వారి పోరాట సాహసాలు, స్ఫూర్తి, చేసిన త్యాగాలు తెలియకుండా కుట్రపూరిత విధానాలు అనుసరిస్తున్నదన్నారు. నాడు భారతదేశాన్ని బ్రిటిష్ పాలకులు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరిట దోచుకుంటే, నేడు మోడీ ప్రభుత్వ అండదండలతో ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులు, అనేక బహుళ జాతి కంపెనీలు దేశ సంపదను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి విద్యార్థి, యువత భారత జాతీయ ఉద్యమ వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించి సమానత్వ సమాజాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి. కావ్య, ఉపాధ్యక్షులు పి. అనూష, గణేష్, వంశీ,సహాయ కార్యదర్శులు ,యాదగిరి, చందన, కోశాధికారి సంగీత, యూనివర్సిటీ నాయకులు చారి, పెరియార్ ,మల్లేష్, శ్రీజ, నరేష్, సాధన, మనోజ్, నవీన్, అంజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.







# డాక్టరేట్ పొందిన మర్రి లక్ష్మణ్ రెడ్డి




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వడ్డేపల్లి గ్రామంలో మధ్యతరగతి కుటుంబానికి చెందిన నిష్ణాతుడైన పరిశోధకుడు డాక్టర్ మొహమ్మద్ ముఖీద్, చైతన్య డీమ్డ్ టూ బీ యూనివర్సిటీ 13వ స్నాతకోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇటీవల అస్సాం ఎన్ఐపీఈఆర్ (నైపర్) డైరెక్టర్ డాక్టర్ యూఎస్ఎన్ మూర్తి, మాజీ మంత్రి పెద్ది రెడ్డి చేతుల మీదుగా న్యూ కాటలిటిక్ సిస్టమ్స్ ఫర్ సి–సి అండ్ సీ–హెటెరోఆట మ్ బాండ్ ఫార్మేషన్ అనే అంశంపై తన తండ్రి మొహమ్మద్ సాదిక్, తల్లి గౌసియా బేగం ప్రోత్సాహంతో, కెమిస్ట్రీలో పిహెచ్‌డి పొందిన తర్వాత తన స్నాతకోత్సవాన్ని శనివారం ఘనంగా జరిగింది. ప్రస్తుతం మర్రి లక్ష్మణ్ రెడ్డి కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ ముఖీద్, 6 పరిశోధనా పత్రాలు, ఒక పేటెంట్‌తో సౌదీ అరేబియాలోని కింగ్ సౌద్ విశ్వవిద్యాలయం, అమెరికాలోని టెక్సాస్ డల్లాస్ విశ్వవిద్యాలయం సహకారాల ద్వారా పరిశోధనా ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. నిపర్ డైరెక్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శంకర్ లింగం, చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ సాత్విక రెడ్డి, రిజిస్ట్రార్ రవీందర్ గారు భవిష్యత్తులో మరిన్ని ఘనవిజయాలను సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్లు రాజు, కవిత, సుందర్ రామ్, క్రిస్టోఫర్, విష్ణువర్ధన్, పవన్ కుమార్, ప్రత్యూష, పీఆర్ఓ రాంబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీ స్టాల్ ఓపెన్ చేసిన కేటీఆర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా జై భీమ్ న్యూస్**

కేటీఆర్ మంచి మనసు చాటుకున్నాడు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు కేటీఆర్. సొంత ఖర్చులతో టీ స్టాల్ ఏర్పాటు చేసారు కేటీఆర్. కలెక్టర్ టీ స్టాల్ తీసివేయడంతో ఉపాధి కోల్పోయాడు బాధితుడు శ్రీనివాస్. ఇచ్చిన హామీ మేరకు ఆదివారం సాయంత్రం టీ స్టాల్ ప్రారంభించారు కేటీఆర్ గతంలో చిరు వ్యాపారులపై జెసిబిలు ప్రయోగించారు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. సిరిసిల్ల బతుకమ్మ ఘాట్ వద్ద కేటీఆర్ ఫోటో పేరు ఉన్న కారణంగా టీ స్టాల్‌ను తొలగించడమే కాదు, పూర్తిగా ఆ టీ స్టాల్‌ను కలెక్టర్ ఆదేశాల మేరకు తొలగించింది మున్సిపల్ సిబ్బంది. ఈ తరుణంలోనే సొంత ఖర్చులతో టీ స్టాల్ ఏర్పాటు చేసారు కేటీఆర్. ఇచ్చిన మాట ప్రకారం సొంత ఖర్చులతో టీ స్టాల్ ఏర్పాటు చేయించారు కేటీఆర్.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన ఆదివారం హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ వట్టే చేరాలు కథనం ప్రకారం మండలంలోని సీతంపేటకు చెందిన బౌతు మహేష్ (20), దుర్గం పవన్ కళ్యాణ్ (22) ఇద్దరు మిత్రులు. వీరు తమ ద్విచక్ర వాహనంపై సీతంపేటకు వెళ్తుండగా మార్గమధ్యలో హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న టిప్పర్ అతివేగంగా ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి విషయం తెలిసిన ఇన్ స్పెక్టర్ వట్టే చేరాలు, ఎస్సైలు దేవేందర్, శీలం రవి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను ఎంజీఎం మార్చురికి తరలించారు. అనంతరం ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు పరారీలో ఉన్న టిప్పర్ డ్రైవర్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్టు ఇన్స్పెక్టర్ చెరాలు వెల్లడించారు.

# కోటిలింగాలలో కరీంనగర్ వాసి మృతి

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

వెల్గటూర్ మండలం కోటిలింగాలలోని శ్రీ కోటేశ్వర స్వామి పుణ్యస్నానాలు ఆచరించడానికి వచ్చిన కరీంనగర్ కు చెందిన శ్రీమంతుల విగ్నేష్ అనే వ్యక్తి గోదావరి నదిలో మునిగి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఎస్సై ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్కు చెందిన శ్రీమంతుల విగ్నేష్ ఆదివారం గోదావరి స్నానానికి వెళ్లి ఈతకొడుతూ ప్రమాదవశాత్తు నీటమునిగి మృతి చెందాడు. మృతుని భార్య శ్రీలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# క్రికెట్ బెట్టింగ్ పాల్పడితే సమాచారం ఇవ్వండి

**హసన్ పర్తి ఇన్స్పెక్టర్ చేరాలు**



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

హసన్ పర్తి మండలంలోని గ్రామాలలో ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లు ప్రారంభమైన సందర్భంగా ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ చేస్తున్నట్లు తెలిస్తే మాకు తెలియచేయాలని తెలిపారు.

# తూనికల్లో నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటా..

**రైతులను మోసం చేస్తున్న కంపెనీ యాజమాన్యాలపై కేసులు నమోదు చేస్తాం**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హామీతో రాస్తారోకో విరమింప చేసిన రైతులు**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పరకాల పర్యటన ముగించుకొని హనుమకొండకు తిరిగి వస్తున్న క్రమంలో దామెర మండలం దుర్గంపేట గ్రామ శివారు సమీపంలోనీ జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ జరిగింది. దీంతో అదే రహదారి నుండి వస్తున్న ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న సీడ్ మొక్కజొన్న రైతుల సమస్యలనుఅడిగి తెలుసుకున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, సంబంధిత రెవెన్యూ, పోలీసులు, తూనికలు, కొలతల శాఖ అధికారులతో మాట్లాడి, అధికారులను పిలిపించి, రైతులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తప్పుడు తూనికలు కొలతలతో రైతులను మోసం చేస్తున్న వే బ్రిడ్జి కాంటాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులకు నష్టం చేస్తున్న కంపెనీ యాజమాన్యంపై కేసులు నమోదు చేసి, సీడ్ మొక్కజొన్న రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు.దీంతో స్థానిక రైతులు ఎంఎల్ఏ హామీ మేరకు రాస్తారోకో కార్యక్రమాన్ని విరమించారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ..

**భార్య మృతి.. భర్త పరిస్థితి విషమం**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామ శివారులోని పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భార్యాభర్తలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టడంతో భార్య అక్కడికక్కడే మృతి చెందగా భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే సిద్దిపేట వైపు నుంచి వస్తున్న లారీ గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ బ్రాహ్మణ బంజేరుపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు సుతారి కిష్టయ్య, సుతారి సత్తవ్వలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. అనంతరం వారి పై నుంచి లారీ వెళ్లిపోవడంతో సుతారి సత్తవ్వ అక్కడికక్కడే మృతి చెందింది. భర్త సుతారి కిష్టయ్యకు కాళ్ళు, చేతులు విరిగి తీవ్రగాయాలయ్యాయి. సుతారి కిష్టయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం స్థానికులు క్షతగాత్రున్ని 108 వాహనంలో గాంధీ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి పెళ్ళైన కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఘటనా స్థలంలో మృతురాలి కుమారుడు విలపించిన తీరు అందరిని కంటతడి పెట్టించింది. ఈ ఘటనతో బ్రాహ్మణ బంజేరుపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటన పై కేసు నమోదు చేసుకున్న గజ్వేల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళా కానిస్టేబుల్ పద్మజాను పరామర్శించిన మాజీ మంత్రి కేటీఆర్

**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**



జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి కేటీఆర్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. కాగా ఈ ర్యాలీలో బందోబస్తుకు వచ్చిన మహిళ కానిస్టేబుల్ పద్మజను ఓ యువకుడు ప్రమాదవశాత్తు బుల్లెట్ బైక్ తో ఢీకొట్టాడు ఈ ఘటనలో ఆమె కాలు విరగడంతో ఆమెను ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కేటీఆర్ ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. చికిత్సకు అన్ని విధాలుగా సహాయం చేస్తామని, ఆయన హామీ ఇచ్చారు ఆమె ఆరోగ్య పరి స్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ నేతలు వినోద్, గంగుల కమలాకర్, కౌశిక్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

**మనలో సోదర భావాన్ని పెంపొందించే ఇఫ్తార్ విందు దోహదం చేస్తుంది**

**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తుంది**

**దావత్ - ఏ - ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ దావత్ – ఏ – ఇఫ్తార్ విందు కార్యక్రమం ఉంటుందని గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం రోజున వర్ధన్నపేట మండల పరిధిలోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్ గల కళ్యాణలక్ష్మి గార్డెన్స్ నందు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ – ఏ – ఇఫ్తార్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, టెస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ సత్య శారద దేవితో కలిసి గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రమైన మాసం అన్నారు. రంజాన్ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతుందంటారు. చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ప్రధాన మసీదుల్లో ఇఫ్తార్ వేడుకలకు నిధులను కేటాయించిందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే నాగరాజు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి**

**ప్రతి సందర్భంలోనూ పెన్షనర్లు ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారు**

**మా హక్కులకు భంగం కలిగించకండి**

**మాకు రావలసిన బకాయిలను బేషరతుగా చెల్లించండి**

**ప్రభుత్వం తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పెన్షనర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం వరంగల్ జిల్లా శాఖ డిమాండ్**



**హన్మకొండ జై భీమ్ న్యూస్:–**

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం వరంగల్ జిల్లా శాఖ సమావేశం 23-3-2025 ఆదివారం వరంగల్ లోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాలలో కర్రు సుధీర్ బాబు అధ్యక్షతన జరిగింది.80 మంది పెన్షనర్లు పాల్గొన్న ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి వీరాస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యన్ సదానందం గారు కార్యదర్శి నివేదికను, జిల్లా ఆర్థిక కార్యదర్శి వెలిశోజు రామ మనోహర్ ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టగా,సుధీర్ఘంగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర కమిటీ సభ్యులు తమ సందేశంలో " ఈ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పెన్షనర్ల సమస్యలను సత్వరమే ప్రకటించాలని, ఆర్థిక పరిస్థితినీ బూచిగా చూపి నిరాకరిస్తే ఉద్యమం ద్వారా సాధించుకోవడానికి పెన్షనర్లు సిద్ధంగా ఉండాలని " పిలుపు నిచ్చారు. అవసరమైతే ప్రస్తుతమున్న మంత్రి వర్గం, శాసన సభ్యులు ,శాసనమండలి సభ్యులు , మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ కార్పొరేషన్ల కమిటీలు స్వచ్ఛందంగా తమ వేతనాలను ఒక సంవత్సరం పాటు తీసుకోకుండా సహకరించాలని కోరారు. మార్చి 2024 నుండి ఇప్పటివరకు రిటైర్ అవుతున్న వారికి రిటైర్మెంట్ ప్రయోజనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని వారికి ఆ ప్రయోజనాలు అందించి ఆదుకోవాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఐదు డిఆర్/ డిఎలను బకాయిల తో మంజూరు చేయాలని, పి ఆర్ సి రిపోర్ట్ తెప్పించుకొని జూలై 2023 నుండి ఆర్థిక లాభంతో వర్తింప చేయాలని కోరారు. మీరు మ్యానిఫెస్టోలో ప్రకటించిన డిమాండ్ లనే మేము కోరుతున్నామని,అంతకు మించి ఏమీ కోరాట్లేదని గుర్తు చేశారు. వేదిక పైన వున్న జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ వీరయ్య, యన్ సదానందం, యన్ రవీందర్ గారలు మాట్లాడుతూ " పెన్షనరి ప్రయోజనాలు 10 నుండి 20 శాతం వరకు తీసుకొని కొందరికి విడుదల చేస్తున్నట్లు తెలుస్తున్నదని, అది వాస్తవమైతే న్యాయ పోరాటానికి కూడా వెనుకాడ మని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జి నరసింహా రాములు సమావేశకర్త గా వ్యవహరించగా, కలవచెర్ల హనుమంత రావు తీర్మానాలు ప్రవేశపెట్టగా, చర్చలలో రవీందర్, మేడిశెట్టి సుధాకర్,కె కుమారస్వామి, ఎ భిక్షపతి,జ్యోతి రమణి, ఎ వనజ,కె సుధాకర్, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.చివరగా గునిగంటి సాంబయ్య వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

పవిత్ర రంజాన్ మాసాంతం ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసాంతం ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని జక్రియా ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే వరంగల్ పశ్చిమ నియోజవర్గ ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులందరం కలిసి ముస్లిం సోదరులకు కబరస్థాన్ కోసం 3 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించామని తెలిపారు. ఈ మేరకు సంబధిత పత్రాలను ముస్లిం మత పెద్దలకు అందించారు. నియోజకర్గంలో దాదాపు 19 ఏళ్లుగా ప్రతియేటా రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు చేస్తున్నానని,అల్లా ఆశీస్సులతో మీ ముందు ఎమ్మెల్యేగా నిలిచానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాజకీయంగా ముస్లింలకు ప్రత్యేక అవకాశాలను కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్ పాషా, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కూసుర్ పాషా, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, పీసీసీ మెంబర్స్ బత్తిని శ్రీనివాస్ రావు, ఈవీ శ్రీనివాస్ రావు ,జిల్లా మైనారిటీ అధ్యక్షులు అజీజ్ ఉల్లా బేగ్ మరియు ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

